
మనం
కడప | అన్నమయ్య





# రామయ్య కల్యాణానికి ముఖ్యమంత్రికి, గవర్నర్‌కు ఆహ్వానం

## ఆహ్వాన పత్రిక అందజేసిన టిటిడి అధికారులు అర్చకులు

ఒంటిమిట్ట మార్చి 20(మనం న్యూస్) రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుంచి ఏప్రిల్ 5 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.కడప జిల్లా ఒంటిమిట్టలో రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంచనాలతో నిర్వహించే శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆహ్వానించారు.

ఈ మేరకు బ్రహ్మోత్స వాల ఆహ్వాన పత్రికలు సీఎంకు టీటీడీ ఈవో రవిచంద్ర అందజేశారు. ఏప్రిల్ 1న సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. అలాగే టిటిడి అధికారులు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీరన్ను కూడా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# యువతకు అండగా కూటమి ప్రభుత్వం..

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేష్‌కి కృతజ్ఞతలు - నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

**ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్-20 నెలల కాలంలోనే 6,28,347 ఉద్యోగాలు**





రాజంపేట మనంన్యూస్ మార్చి 20: యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'జాబ్ క్యాలెండర్' నిరుద్యోగ యువతకు ఉగాది కానుకని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కేవలం 20 నెలల కాలంలోనే 6,28,347 ఉద్యోగాలను కల్పించి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, తాజాగా 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేయడం శుభపరిణామమని కొనియాడారు.గత వైఎస్ జగన్ పాలనలో యువత తీవ్ర అన్యాయానికి గురైందని జగన్మోహన్ రాజు విమర్శించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నమ్మించి వంచించారని, పరిశ్రమలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. పారదర్శకంగా, వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రూప్-1, గ్రూప్-2 తో పాటు పోలీస్, విద్య, ఎక్సైజ్ శాఖల్లో భారీగా పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్ర మంలో స్టేట్ క్షత్రియ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, Amc చైర్మన్ గన్నేసుబ్బనరసయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, మాజీ మండలాధ్యక్షుడు పొందూరు కొండయ్య నాయుడు, కోవూరు సుబ్రమణ్యం నాయుడు, మన్నూరు సొసైటీ అధ్యక్షుడు ఎ సుబ్రహ్మణ్యం రాష్ట్ర కార్యదర్శి కుమార్, డాక్టర్ నవీన్, టిఎన్ఎస్ఎఫ్ వేణు, రెడ్డి శేఖర్ గౌడ్, టీ.సంజీవరావు, సాయి, సతీష్ రాజు, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.







# హామీ నిలబెట్టిన కూటమి


**ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ,విద్యాశాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్న యువత**

రైల్వే కోడూరు/ఓబులవారిపల్లి, మార్చి 20, మనం న్యూస్ ఓబులవారిపల్లి మండలం ముక్కా వారిపల్లి పంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు నిర్వహించిన పాలాభిషేకం ఈ కార్యక్రమం ను ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి , టిడిపి యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మరియు నాయకులు అభిమానులతో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా అరవ శ్రీధర్ ,ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తూ విశ్వాసాన్ని గెలుచుకుంటోంది. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ యువతకు ఉద్యోగాలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.. రాబోయే రోజులలో రాష్ట్ర అభివృద్ధి కోసం మరెన్నో అద్భుతమైన కార్యక్రమాలను కార్యరూపం దాలుస్తుంది. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కూటమిపాలన సాగుతోందని పేర్కొన్నారు. యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించే దిశగా ఎన్నికల సమయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ఉగాది సందర్భంగా 10,000కి పైగా ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట పెన్నిధి



రాజంపేట మనంన్యూస్ మార్చి 20: కడప జిల్లా, రాజంపేట నియోజక వర్గం, నందలూరు మండలం నాగిరెడ్డిపల్లెకు చెందిన పల్లె నాగయ్యకు రూ.64,319 వేలు, రాజంపేట పట్టణం ఉస్మాన్ నగర్ కు చెందిన షేక్ మహమ్మద్‌కు రూ.37,292 వేలు మరియు అమ్మవారి శాల వీధిలో చెందిన పగడాల తిరుపాలకు రూ.42,746 వేలు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ



యల్లటూరు శ్రీనివాస రాజు జనసేన పార్టీ కార్యాలయము యల్లటూరు భవన్ నందు అందజేశారు.పేదల ఆరోగ్య రక్షణకు అండగా నిలుస్తున్న ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు రాజంపేట నియోజకవర్గంలో చాలా మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేసిన యల్లటూరు శ్రీని వాసరాజు ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండెం అబూబకర్, పివిఆర్ కుమార్, వినోద్ వర్మ, లక్ష్మీపతి రాజు, గాజుల కులాయప్ప, పత్తి నారాయణ, పిచ్చయ్య నాయుడు, అంజి రాజు, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవు

**రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు హెచ్చరిక**



రాజంపేట మనం న్యూస్ మార్చి 20: మున్సిపాలిటీ గేట్ పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు హెచ్చరించారు. మున్సిపాలిటీ గేట్ వసూల్ చేస్తున్న కాంట్రాక్టర్ ఓ మహిళా చిరు వ్యాపారి వద్ద అక్రమంగా 40 రూపాయలు వసూలు చేశారని జగన్మోహన్ రాజుకు ఫిర్యాదు చేశారు.దీంతో మార్కెట్ లో పర్యటించిన జగన్ మోహన్ రాజు చిరు వ్యాపారులతో మాట్లాడి మున్సిపల్ గేట్ ఎంత వసూలు చేస్తున్నారనే దానిపై ఆరా తీశారు. రెండు రూపాయలు రాబట్టాల్సినచోట 40 రూపాయలు రాబడుతున్నారని వ్యాపారస్తులు వాపోయారు. దీంతో చలించి పోయిన టీడీపీ ఇంచార్జ్ 4000 మంది చిరు వ్యాపారులకు ఏప్రిల్ ఒకటవ ఏది వరకు వారందరి గేట్ డబ్బులు రాజంపేట మున్సిపాలిటీకి ఆయన చెల్లించారు. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత గేట్ కాంట్రాక్టర్లు సక్రమంగా వసూలు చేయాలని ఆదేశించారు. అలా కాదని ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాజంపేటలో అక్రమంగా ఎవరైనా దోపిడీకి పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు.

# ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ తోఫాకు ఆర్థిక సహాయం చేసిన పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు



రాజంపేట మనంన్యూస్ మార్చి20: కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం యల్లటూరు భవన్నందు నందలూరు మండలంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు షేక్ మౌలా & మెహర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు వారిని యల్లటూరు శ్రీనివాస రాజు అభినందించారు.

# రాజంపేటలో కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న అరటి, బొప్పాయి, మొక్కజొన్న పంటలు



రాజంపేట మనం న్యూస్ మార్చి 20: లక్షల్లో పెట్టుబడి పెట్టి తీరా కోత కోసుకునే సమయంలో అకాల వర్షాలకు పంటలు దెబ్బ తినడంతో అకాల వర్షాల వలన రైతు నష్టపోతుంటే అధికార యంత్రాంగం పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు.

# ప్రతి ఉగాదికి 'జాబ్ క్యాలెండర్' నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వ భరోసా

## రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి మనం న్యూస్ మార్చి 20: గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అవినీతి, అరాచకాలతో విద్యార్థి, యువత భవిష్యతను ప్రశ్నార్ధకం చేశారని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు. సుగవాసి. ప్రసాద్ బాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే 20 లక్షలు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పని చేస్తూ 20 నెలల్లో సుమారు 6.30 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉగాది సందర్భంగా భారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు జాబ్ క్యాలెండర్‌లో విద్య, పోలీస్ శాఖకు పెద్ద పీట వేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే మెగా డిఎస్సి ని విజయవంతంగా పూర్తి చేసి నేడు మరో సారి డీఎస్సీతో పాటు 3వేల జూనియర్ లెక్చరర్ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పలు యానివర్శిటీ లలోని 15 వందల అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం, 1000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు గ్రూప్ 1, గ్రూప్ 2లో 600 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నియామకాల వరకు పారదర్శకతతో ప్రణాళికాబద్ధం గా ప్రభుత్వం వ్యవహరించి ప్రక్రియను గడువులోగా పూర్తి చేస్తుందని నిరుద్యోగులకు భరోసా ఇచ్చారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో 2.30 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారం చేపట్టగానే నిరుద్యోలను మోసం చేయడం దుర్మార్గమన్నారు . రాష్టానికి పెట్టుబడులు తీసుకు రావడం విఫలమై ఉన్న కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి 34 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడారని మండి పడ్డారు. 24% నిరుద్యోగంతో దేశంలో మొదటి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపి సుమారు 5000 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారకుడు అయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు.

**నేటివరకు కూటమి ప్రభుత్వం కల్పించిన ఉద్యోగాలు**

1. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 – డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి
2. ఎంఎస్ఎంఈల నుంచి ఉపాధి: 2,48,906
3. జాబ్ ఫెయిర్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా: 1,46,627
4. పరిశ్రమల రంగం – 95,174
5. ఫుడ్ ప్రాసెసింగ్ 64,035
6. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ 13,866
7. పర్యాటక రంగం 5,028

నిరుద్యోగుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్ బాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన నారా లోకేష్‌కు కృతజ్ఞతలు

### టిడిపి మండల యువ నాయకులు రాజుకుంట నరసింహా



చిట్వేలి మార్చ్ 20 మనం న్యూస్ ప్రతినిధి: శ్రీ పరభవ నామ నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నిరుద్యోగ యువతకు జాబ్ కాలండర్‌ను విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు చిట్వేలి మండల టిడిపి నాయకులు, సర్పంచ్ రాజుకుంట నరసింహా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజుకుంట నరసింహా మాట్లాడుతూ గత వైయస్ జగన్ పాలనలో యువత తీవ్ర అన్యాయానికి గురైందని ఆయన విమర్శించారు. ఏట జాబు కేలండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నమ్మించి వంచించారని పరిశ్రమలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు జగన్ హాయంలో ఉపాధి లేక వేలాదిమంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని నిరుద్యోగ రేటు ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత జగన్ కే దక్కుతుందని ఆయన ఎద్దేవ చేశారు. తదుపరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం యువతకు అన్ని విధాల అండగా నిలుస్తుందనీ అన్నారు. పారదర్శకంగా వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యం అని గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు పోలీస్ విద్య ఎక్సైజ్ శాఖల్లో భారీగా పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రైల్వేకోడూరు నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని సీఎం సహాయ నిధి పేద ప్రజలకు సహాయం చేయడంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలుస్తున్నారని మునుపెన్నడు లేని విధంగా బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించి సీఎం సహాయనిధిని అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు రాజుకుంట నరసింహా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


# త్రాగునీరు కోసం మహిళలు ఇక్కట్లు

### ఖాళీ బిందెలతో నిరసన



సిద్ధవటం, మార్చి 20(మనం న్యూస్): ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని పలుమార్లు తాగునీటి సమస్య పరిష్కరించాలని సచివాలయం చుట్టూ ప్రదర్శన చేసిన స్పందించే నాధుడే కరువయ్యారని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు సిద్ధవటం మండలంలోని మాధవరం గ్రామం, లోని వెంకటేశ్వరపురంలో గత10 రోజులుగా త్రాగునీరు రావడంలేదని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యమని రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని త్రాగునీరు కొనుగోలు చేసి తీసుకెళ్లే పరిస్థితి ఏర్పడిందని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం పంచాయతీ వార్డు మెంబర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ త్రాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కారం చేయాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాలేదని సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు మహిళలు పాల్గొన్నారు. ఈ విషయమై పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య వివరణ కోరగా వెంకటేశ్వరపురం గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు

# ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వైభవంగా ఉగాది వేడుకలు



ఒంటిమిట్ట మార్చి 20(మనంన్యూస్): ఆంధ్రా భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో గురువారం ఉగాది పండుగ పురస్కరించుకుని టిటిడి అధికారులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున మూలమూర్తులకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. నూతన పట్టువస్త్రాలను తొడిగి, సుగంధపరిమలమైన తులసీ గజమాలతో సుందరంగా అలం కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రంగమండపంలో శ్రీ సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను కొలువు తీర్చి నూతన పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు పుష్పమాలికలతో అత్యంత సుందరంగా అలంకరించి కొలువు తీర్చారు.ఆధ్వర్యంలో ఆస్థాన పురోహితులు ఏలేశ్వరం గురుస్వామి, మధు స్వామి శ్రీ పరాభవ నామ సంవత్సరం పంచాంగ పఠనం చేశారు. ఈ సం ఏడాదిలో అహంకారాన్ని జయించి, వినయాన్ని అలవర్చుకోవాలని, ఆత్మపరిశీలన ద్వారా ఆత్మోన్నతిని సాధించాలని సూచిస్తుందన్నారు. వేకువ జామునుంచే భక్తులు స్నానాలు ఆచరిం చి స్వామి దర్శనార్థం క్యూ లైన్లో బారులు తీరారు. సాయంత్రం సీతారామలక్ష్మణ ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన యువనేత నారాలోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం




రైల్వే కోడూరు, మార్చి 20, మనం న్యూస్ : తిరుపతి జిల్లా, రాజంపేట పార్లమెంట్, రైల్వేకోడూరు నియోజకవర్గం, కోడూరు పట్టణం నందు రాష్ట్ర ఖాదీ & గ్రామీణ పరిశ్రమల చైర్మన్ మరియు రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు కె కె చౌదరి ఆదేశాల మేరకు, ఉగాది పండుగ సందర్భంగా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసిన ఆంధ్రప్రదేశ్ ఐటీ & విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నిరుద్యోగ యువతతో కలిసి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుయువత నాయకులు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న నారా లోకేష్, యువగలంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం పట్ల నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తం అవుతున్నాయని యువత సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత నాయకులు పోతురాజు సుమన్ రాయల్, మదుపూరి నరేష్, బుంగటావుల రాజశేఖర్, బొబ్బే దునుంజయ యాదవ్, మించల బాలకృష్ణ యాదవ్, హేమంత్ రాయల్, కాకర్ల రెడ్డయ్య, మోసాటి హరినాథ రెడ్డి, తుంగా నవీన్, ఈశ్వర్ యాదవ్, కట్టా గిరిబాబు, పోలిన గణేష్, బాలు నాగేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ శివ, బాలాజీ, కస్తూరి జగదీష్, దిలీప్, కట్టా శివ, పాలురి సుధాకర్, ఏదోటి జ్యోతిరామ్, మద్దిన రమేష్, మన్నూరు తేజ, కస్తూరి సురేష్, త్రిలోక్, మురుగయ్య, కాకర్ల ఇందు, అఖిల్, శివప్రసాద్, తేజ, సురేష్, ప్రదీప్, వెంకట్, ముఖ్య యువత సభ్యులు, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పులేల రమేష్ బాబు, టిడిపి నాయకులు నార్జాల హేమరాజ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శులు చప్పిడి రమేష్ బాబు, తేనెపల్లి నరసింహులు (చిన్నా) పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి నాయకులు పాటూరు శ్రీనివాసులురెడ్డి



చిట్వేలి మార్చి20 మనంన్యూస్ ప్రతినిధి: శ్రీ పరభవ నామ నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నిరుద్యోగ యువతకు జాబ్ కాలండర్ ను విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాటూరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం యువతకు అన్ని విధాల అండగా నిలుస్తుందనీ అన్నారు. పారదర్శకం గా వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యం అని గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు పోలీస్ విద్య ఎక్సైజ్ శాఖల్లో భారీగా పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపుని చ్చారు. అలాగే రైల్వేకోడూరు నియో జకవర్గంలో టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని సీఎం సహాయ నిధి పేద ప్రజలకు సహాయం చేయడంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలుస్తున్నారని మునుపెన్నడు లేని విధంగా బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించి సీఎం సహాయ నిధిని అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నారని అన్నారు. అలాగే వారి ఫౌండేషన్ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, ఎంతో మంది పేద ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు టిడిపి నాయకులు పాటూరు శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం:ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



పుల్లంపేట (ఓబులవారిపల్లి) మార్చి 20 మనం న్యూస్ ఓబులార్ పల్లి ఓబులవారిపల్లి మండలంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలుర పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు సరైన ఆహారం అందడం లేదన్నా వదంతుల నేపథ్యంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్క సాయి వికాస్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈతనిఖద్వారా పాఠశాలలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు వసతి గృహ గదులు వంటశాల భోజన నాణ్యత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను ఎమ్మెల్యే స్వయంగా తనిఖీ నిర్వహించారు విద్యార్థులతో మాట్లాడే వారి సమస్యలను తెలుసుకొని విద్యార్థులకు అందుతున్న ఆహారం సదుపాయం సదుపాయాలపై వివరాలు సేకరించారు విద్యార్థులకు న్యాయమైన ఆహారం సరైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంటుందన్నారు ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధ్యులపై నిర్లక్ష్యం వహించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు సాయి వికాస్ మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయమైన ఆహారం సరైన వసతులు అందించడం ప్రభుత్వం బాధ్యతని అన్నారు వదంతులపై ఆధారపడకుండా స్వయంగా పరిశీలించి నిజ నిర్ధారణ పరిస్థితులను తెలుసుకోవడం అవసరమన్నారు ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేస్తే చర్యలు తప్పవు

### తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు హెచ్చరిక


సిద్ధవటం, మార్చి 20 (మనంన్యూస్): మండలంలో ప్రభుత్వ డీకేటీ భూములు అన్యాక్రాంతం చేస్తే కఠినమైన చర్యలు తప్ప వని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుహెచ్చరిక జారీ చేశారు. మండలంలోని మోహద్దీన్ సాహెబ్ పల్లి, గ్రామం శాఖరాజు పల్లి రెవిన్యూ పొలం సర్వే నెంబర్ 246, నందు ప్రభుత్వ డీకేటి భూమి 1 ఎకరా, 50 సెంట్లు అన్యాక్రాంతం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మొహిద్దిన్ సాహెబ్ పల్లెలో మాట్లాడుతూ సర్వే నెంబర్ 246 నందు ఆర్ఎస్ఆర్ రికార్డు ప్రకారం కొండ పరంబోకు ప్రభుత్వ డీకేడీ పొలంగా ఉందని భూమి చదును పనులు చేస్తే కఠినమైన చెలి తప్పవని ఇది ప్రభుత్వ భూమిగా గుర్తించామని గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో హరికృష్ణ పాల్గొన్నారు.

## డీకేటి భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టితే చర్యలు: తహసీల్దార్

సిద్ధవటం మార్చి 20(మనం న్యూస్) : భూకబ్జా చేస్తే చర్యలు తప్పవని మండల తాసిల్దార్ తిరుమల బాబు తెలిపారు మండ లంలోని శాఖరాజు పల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 424ఉప్పరపల్లి గ్రామం నందు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఉప్పరపల్లి గ్రామంలో మాట్లాడుతూ ప్రభుత్వ డీకేటి స్థలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా గృహ నిర్మాణ పనులు చేపడితే చర్యలు తప్పు అని గృహాలు నిర్మిస్తున్న స్థలాలకు సంబంధించి పత్రాలు చూడాలని వీఆర్వో హరికృష్ణకు ఆదేశించామని తెలిపారు.



# పంతగాని నరసింహ ప్రసాద్‌ను ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి



రైల్వేకోడూరు, మార్చి 20, మనంన్యూస్: తిరుపతి జిల్లా తిరుమల పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుపతిలోని అగ్రికల్చర్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్ద తిరుపతి మరియు చిత్తూరు జిల్లా కూటమి నాయకులు ముఖ్యమంత్రికి సాగర స్వాగతం పలికారు. ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ముఖ్యమంత్రికి సాదర స్వాగతం పలకడానికి ఆయన ఎదురుగా వెళ్లి మన ముఖ్యమంత్రికి స్వాగతం అంటూ చెప్పే సమయంలో ఏమి ప్రసాద్ బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించారని అటువంటి ఆప్యాయత నాపై చూపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎప్పుడు కృతజ్ఞుడై ఉంటానని నరసింహ ప్రసాద్ తన సంతోషాన్ని మీడియా తెలియజేశారు.

# కొత్త మాధవరంలో అగ్ని ప్రమాదం

## రూ.1.50లక్షల ఆస్తి నష్టం




ఒంటిమిట్ట మార్చి 20(మనం న్యూస్): ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో గురువారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక ఇంటిలో మంటలు చెలరేగి ఆస్తి నష్టం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కొత్త మాధవరంలోని రాముడి గుడివీధిలో నివాసం ఉంటున్న ఎన్. వెంకటసుబ్బయ్య ఇంటిలో గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదాన్ని గ్రహించిన ఇంటి నివాసులు బయటికి పరుగులు తీశారు. మంటలు ఎక్కువ కావడంతో ఇంటిలోని కూలర్, ఎల్ ఈడీ టీవీ, రైస్ కుక్కర్, బట్టలు టేబుల్ ఫ్యాన్, సెల్ఫోనులు దగ్ధం అయినట్లు ఇంటి యజమాని తెలిపారు. వీటి విలువ సుమారు రూ. లక్ష 50 వేలు ఉంటుందని ఆయన అన్నారు.

## గ్రామదేవతకు చల్లగూడు ప్రసాదం అందించిన భక్తులు



ముద్దనూరు, మార్చి, 20, (మనం న్యూస్): పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని ఎన్నో వందల సంవత్సరాల నుంచి ఆనవైతిగా వస్తున్న ఉగాది వేడుకలు అనంతరం గ్రామదేవతకు చల్లగుండు ప్రసాదం అందివ్వడం పూర్వీకుల ఆనవాయితీగా వస్తుందని శుక్రవారం గ్రామ దేవతకు పూజారి రామయ్య స్వామి, భక్తుల ఆధ్వర్యంలో చల్లగోడు ప్రసాదం అందించినట్లు పేర్కొన్నారు. ఈ చల్లగుడు కార్యక్రమంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చల్లగుడు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత సృష్టించి అక్రమధ్యంలో గ్యాస్ విక్రయిస్తే చర్యలు




ముద్దనూరు, మార్చి, 20, (మనం న్యూస్): మండల ప్రజలకు గ్యాస్ కొరత చూపించి అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని శుక్రవారం తహసిల్దార్ ఎండి అలీ ఖాన్ ఇండియన్ గ్యాస్ గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ లో గ్యాస్ నిల్వలను తనిఖీ చేసి గ్యాస్ కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఎవరైనా గ్యాస్ ను అనధికారికంగా అధిక రేట్లకు విక్రయిస్తే అటువంటి వారిని గుర్తించి వారిపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వరద కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో టక్కోలు

సిద్ధవటం మార్చి 20(మనంన్యూస్):మండలం టక్కోలు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో టక్కోలు గ్రామం లోని బీసీ కాలనీ ప్రాంతంలో ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పాత టక్కోలు నుండి పైప్‌లైన్ వేయించిన పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి, అలాగే నీరు త్రాగి కొళాయి ప్రారంభించిన నాగముని రెడ్డి. "ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నపరెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, చిన్నయ్య శంకర్, పాల్గొన్నారు.







# మానవత చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

చిట్వేలి మార్చి 20 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని గట్టుమీదపల్లె గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ షేక్ రియాజ్ రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక చిట్వేలి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం మానవత చిట్వేలీశాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు, అనాథలకు, యాచకులకు చికెన్ బిర్యాని ఆహారపొట్లలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బైక్ మెకానిక్ రియాజ్ మాట్లాడుతూ సాటి మనిషికి సహాయపడడంలో ఎంతో ఆనందం ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అనాథలకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా అదృష్టంగా భావిస్తున్నానని రియాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువతతో పాటు మానవత చిట్వేలీ శాఖ డైరెక్టర్, ఉప సర్పంచ్ చౌడవరం ఉమా మహేశ్వర్ రెడ్డి, కార్యదర్శి కుంభగిరి మునిరావు, చైర్మన్ కే.సాయిరాం, రియాజ్ స్నేహితులు కృష్ణయ్య, మోడపోతుల శంకరయ్య, సాదక్ స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షల ఫలితాల్లో రాజు హైస్కూల్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు





రాజంపేట మనం న్యూస్ మార్చి 20: నిన్న సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన రాజు హైస్కూల్ విద్యార్థులు నేడు నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లోను సత్తా చాటారు. ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో రాజు హైస్కూల్ కు చెందిన ఎం.చేతన్ వాత్సవ్ 100 మార్కులకు 96.25మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంక్ సాధించగా కె.లేఖ్య 90 మార్కులు సాధించి 125వ ర్యాంక్ సాధించింది. ర్యాంక్‌లు సాధించి విద్యార్థులను శుక్రవారం రాజు హైస్కూల్‌లో ఆ హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, హెచ్‌ఎం వి.మోహన్ రెడ్డి, లోయర్ సెక్షన్ ఇంచార్జ్ హబీబ్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటు టెన్త్ పబ్లిక్ పరీక్షల్లోనే కాక పోటీ పరీక్షల్లో కూడా తమ విద్యార్థులు రాణించి ర్యాంక్‌లు సాధించే విధంగా తమ పాఠశాలలో బోధనలు ఉంటాయని అందువల్లే పరీక్షలు ఏవైనా తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు సైనిక్ స్కూల్, నవోదయ ప్రవేశ పరీక్షల్లో ర్యాంక్‌లు సాధించడంలో ఉపాధ్యాయులు కే.గాయత్రి, జి.సుప్రియ, పి. ఫర్హాన, కో – ఆర్డినేటర్ సోనీ కృషి ఎంతో ఉందన్నారు.


# డీఎం వేధింపులతో అస్వస్థకు గురైన ఆర్టీసీ గ్యారేజ్ ఉద్యోగి






రాజంపేట మనంన్యూస్ మార్చి 20: రాజంపేట ఆర్టీసీ డిపోలో గ్యారేజ్ లో పనిచేసే ప్రకాష్ సోమి శెట్టి (50) అనే ఉద్యోగి విధి నిర్వహణలో డిపో మేనేజర్ ఒత్తిడి మూలంగా అధిక పని ఒత్తిడితో అస్వస్థకు గురై ఆసుపత్రి పాలయ్యాడని యూనియన్ నాయకుల ఆరోపణ. ప్రకాష్ సోమిశెట్టి నీ చికిత్స కోసం హుటా హుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించిన తోటి సిబ్బంది. డిపో మేనేజర్ విధినిర్వహణ ముగిసినా పని చేయమని, అధిక ఒత్తిడి చేయడం మూలంగానే ప్రకాష్ కు ఈ పరిస్థితి వచ్చిందనీ యూనియన్ నాయకులు ఆరోపణ. ఆయన పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్. తనకు ప్రాణ హాని జరిగితే డిపో మేనేజర్ కారణమని లేఖను వ్రాసిన ఉద్యోగి ప్రకాష్ .
డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని యూనియన్ నేతలు నిరసన వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు అధికారులు







తిరుపతి, (మనంన్యూస్):తిరుపతి జిల్లా ; తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం సాయంత్రం ఎస్ వి అగ్రికల్చర్ కాలేజీలో ఏర్పాటు హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం లభించింది. సి ఎం సెక్రెటరీ ప్రద్యుమ్న, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, టీటీడీ ఈవో ముద్దాడ రవీంద్ర, డి ఐ జీ షిమోజి బాయ్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు, తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, పూతలపట్టు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, మురళి మోహన్, థామస్, మాజీ మంత్రి పరసారత్నం, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, ఏపీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ యాదవ్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మీ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం,, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, బిజెపి నాయకులు కోలా ఆనంద్, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ముఖ్య మంత్రికి హెలిప్యాడ్ వెలుపల కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.